**Government Degree College, Uravakonda**

**Anantapuramu**

**www.gdcuravakonda.ac.in**

**Email: gdc.uravakonda@gmail.com**

# Campus Chronicles

## MONTHLY COLLEGE MAGAZINE

**August-2026** **Vol.II, Issue-52**

## Editorial Board

**Editorial Board :**

Chief Editor: Dr T. Sailaja Rani, Principal
Editors : Sri T.N. Masthanappa, Vice-Principal
Dr. P.Murali, IQAC Coordinator
Editorial Board Members: Dr. B. Venkata Ramudu, Lecturer in Statistics
Sri. S. Narayana Swamy. Lecturer in English
Sri. K.P. Nagendra Gowd, JKC FTM.
M. Jayakrishna, II B. Com Gen Honours.
M S Shahida Begum, II BSc Chemistry Honours

| S.No | Date | Name of the Activity | Page No. |
|---|---|---|---|
| 01 | 02-08-2026 | Honourable Prime Minister's Virtual interaction on " Nasha Mukthbharath Abhiyan on 02-08-2026 | 03 |
| 02 | 04-08-2026 | Stray Dogs Programme on 04-08-2026 | 04 |
| 03 | 07-08-2026 | Created awareness on " My Bharat " portal for the students | 05 |
| 04 | 11-08-2026 | Har Ghar Tiranga activity was conducted to spread the message and encourage citizens to proudly hoist the National Flag at their homes. | 06 |
| 05 | 12-08-2026 | International Youth Day | 09 |
| 06 | 15-08-2026 | 80th Independence Day Celebrations | 11 |
| 07 | 15-08-2026 | NCC Cadets participating state level padade in Idependence Day Celebrations on 15-08-2026 at Amaravathi | 13 |
| 08 | 18-08-2026 | Sai jyoshna and kerrthana with mentor M. Vishnu Priya attended 4 days Hackathon on " Sustainable Bio innovation ideas phase 2 " The idea nurturing and start up readiness camp" at ANU, Guntur | 15 |
| 09 | 22-08-2026 | Space Research Day Celebrations | 16 |
| 10 | 27-08-2026 | Women equality day celebrations | 17 |
| 11 | 29-08-2026 | National Sports Day | 19 |
| 12 | 29-08-2026 | Mother Language Day | 21 |

**Principal Message:**



**Dr. T. Sailaja Rani, Principal**

**This monthly college magazine "Campus Chronicles" of Govt. Degree College, Uravakonda covers all the curricular and co-curricular activities under taken by the college during the month of August,2026. This Magazine reveals all the educational activities which are aimed to reach our college aim and objectives. These activities are very much helpful to attain our college Motto of "Sradhavan Labha the Gnanam". Hence I appreciate efforts of faculty and students in conducting these activities. These activities are very much helpful to our students for their overall develop.**

1. **Honourable Prime Minister's Virtual interaction on " NASHA MUKTH BHARATH ABHIYAN on 02.08.2026**






## 2. Stray Dogs Programme on 04.08.2026






3. Created awareness on " My Bharat " portal for the students and explained the process of enrollment of students in " My Bharat " portal.






4. The Har Ghar Tiranga activity was conducted at the college, followed by a door-to-door awareness campaign in Sivarami Reddy Colony to spread the message and encourage citizens to proudly hoist the National Flag at their homes.







11/08/2026 12:51 PM GMT+5
W7M2+X4P, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat: 14.934817 Long: 77.25051


11/08/2026 12:53 PM GMT+5
W7M2+X4P, Uravakonda, Andhra Pradesh 515812, India
Lat: 14.934817 Long: 77.25051

ఆంధ్రప్రభ

Scan to Read Full Paper

# హర్ ఘర్ తిరంగాపై ఇంటింటా అవగాహన

**ఉరవకొండ రూరల్, ఆగస్టు 11(ఆంధ్రప్రభ) :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దేశభక్తి, జాతీయ సమైక్యత, జాతీయ జెండాపై గౌరవ భావాన్ని ప్రజల్లో మరింతగా పెంపొందించే ఉద్దేశంతో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా కళాశాల ఆవరణలో జాతీయ జెండాను గౌరవప్రదంగా ఆవిష్కరించి, జాతీయ జెండా ప్రాముఖ్య తను విద్యార్ధులకు వివరించారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ జెండా ప్రతీకగా నిలిచిన త్యాగం, దేశభక్తి, ఐక్యత మరియు స్వాభిమాన విలువలను విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి భారతీయుడు జాతీయ జెండాను గౌరవించడం, దాని ఔన్నత్యాన్ని కాపాడటం తన బాధ్యతగా భావించాలని సూచించారు. అనంతరం వై శివరామిరెడ్డి కాలనీలో ఇంటింటా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు బృందాలుగా ఏర్పడి కాలనీలోని ఇళ్లను సందర్శించారు. హర్ ఘర్ తిరంగా - ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్రతి కుటుంబం దేశభక్తి భావంతో తమ ఇళ్ల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు. దేశభక్తి అనేది కేవలం ఒక రోజు లేదా ఒక కార్యక్రమానికి పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరి జీవితంలో నిరంతరం ప్రతిబింబించాలని వారు సందేశాన్ని అందించారు. కాలనీలోని ప్రజలు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లను, విద్యార్థులను సాదరంగా స్వాగతించి కార్యక్రమానికి తమ మద్దతును తెలిపారు. యువత ముందుకు వచ్చి ఇలాంటి జాతీయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా సమాజంలో దేశభక్తి, బాధ్యతాయుత పౌరసత్వం సామాజిక చైతన్యాన్ని పెంపొందించవచ్చని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. యువత సమాజంలో సానుకూల మార్పుకు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. సుధాకర్ సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఎంతో ఉత్సాహంతో పాల్గొని కళాశాల నుంచి సివరామిరెడ్డి కాలనీ వరకు హర్ ఘర్ తిరంగా సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా దేశభక్తి ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలి అనే సందేశాన్ని చాటిచెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ సర్, అధ్యాపకులు మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు ఎన్ ఎస్ ఎస్ విభాగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తమ సమయాన్ని కేటాయించి కాలనీలో ఇంటింటా తిరిగి ప్రజలకు హర్ ఘర్ తిరంగా సందేశాన్ని అందించిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లను కళాశాల యాజమాన్యం అభినందించింది.



5. International youth Day Celebrations at our College on 12-08-2026









ఆంధ్రప్రభ

Scan to Read Full Pa

# ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం

**ఉరవకొండ రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రప్రభ):** అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉరవకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉరవకొండలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -1, యూనిట్-2 ఆధ్వర్యంలో అన్సెంట్ అనంతపు రం సహకారంతో సెమినార్ హాల్‌లో ప్రత్యేక అవగా హన, ప్రేరణాత్మక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శైలజారా ణి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో శ్రీనివా సులు, అన్సెంట్ మేనేజర్, అనంతపురం, అన్వర్ బాషా, సూపరింటెం డెంట్, ఎల్.ఎస్. రెడ్డి, ఇంపా క్ట్ మోటివేషనల్ ట్రైనర్ పాల్గొని విద్యార్థులను ఉద్దే శించి ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. యువతలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యా భివృద్ధి, లక్ష్యసాధన మరియు సామాజిక బాధ్యత వంటి అంశాలపై వారు విలువైన సందేశాలను అం దించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుని అవకాశా లను సద్వినియోగం


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డా.శైలజారాణి

చేసుకోవాలని సూచించారు. యువత సానుకూల ఆలోచనలతో ముందుకు సా గుతూ సమాజ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఎం. సుధాకర్, లెక్చరర్ ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సమన్వ యంతో నిర్వహించారు. గాయత్రి, లెక్చరర్ ఇన్ కంప్యూటర్ సైన్స్ కార్యక్రమ నిర్వహణలో సహక రించారు. కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ప్రేరణాత్మక సందేశాలను స్వీకరించారు. విద్యార్థుల్లో ఉత్సాహం, ఆత్మవి శ్వాసం సామాజిక బాధ్యతను పెంపొందించే విధంగా ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. "యువత శక్తి - దేశ ప్రగతికి బలం" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

6. 80th Independence Day Celebrations on 15-08-2026



# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం

## - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్



**జాతీయ జండాలతో ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శైలజారాణి, ఇతర అధ్యాపకులు**

**ఉరవకొండ, ఆగస్టు 15 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శైలజారాణి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగగా ప్రిన్సిపాల్ మువ్వన్నెల జండాను ఎగురవేశారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప, పీడీ, ఎన్‌సీసీ ఆఫీసర్ పి.ప్రశాంత్‌కుమార్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



7. NCC Cadets participating state level padade in Idependence Day Celebrations on 15-08-2026 at Amaravathi

# రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్న విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్



**విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శైలజారాణి**

**ఉరవకొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త**

ఈనెల 15న విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్‌లో పాల్గొన్న ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ క్యాడెట్లను కళాశాల ప్రిన్సిపల్ డా.టి.శైలజారాణి సోమవారం అభినందించారు. యూత్ రెడ్ క్రాస్ కంటింజెంట్ తరఫున బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న బి.పరశురాముడు, బిఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి.రాజ్ కుమార్ ఈ ప్రతిష్టాత్మక పరేడ్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ పరేడ్ నిమిత్తం ఇరువురూ అమరావతిలోని విట్ యూనివర్సిటీలో 6 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణ పొందారు. పరేడ్ లో పాల్గొని కళాశాలకు విజయవంతంగా తిరిగి వచ్చిన విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు. క్రమశిక్షణ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. టి.ఎన్. మస్తానప్ప, ఎన్ఎస్ఎస్ పిఓ, బోటనీ లెక్చరర్ విష్ణు ప్రియ, ఎన్‌సిసి కేర్ టేకింగ్ ఆఫీసర్ (సిపిఓ), ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పరేడ్‌లో మెరిసిన ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్యాడెట్లు




**ఉరవకొండ ఆగస్టు 17 అనంత జనశక్తి న్యూస్**

విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకల పరేడ్‌లో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ క్యాడెట్లు పాల్గొని కళాశాల పేరు నిలబెట్టారు. యూత్ రెడ్ క్రాస్ కంటింజెంట్ తరపున బి.కామ్ మూడో సంవత్సరం విద్యార్థి బి. పరశురాముడు, బి.ఏ రెండో సంవత్సరం విద్యార్థి టి.రాజ్ కుమార్ ప్రతిష్టాత్మక పరేడ్‌లో విజయవంతంగా పాల్గొన్నారు.అమరావతిలోని వీఐటీ యూనివర్సిటీలో ఆగస్టు 6 నుండి 8 వరకు జరిగిన ప్రత్యేక శిక్షణను వీరు పూర్తి చేసుకున్నారు. అనంతరం ఆగస్టు 15న నిర్వహించిన రాష్ట్ర స్థాయి పరేడ్‌ను విజయవంతంగా ముగించుకుని కళాశాలకు సోమవారం తిరిగి వచ్చారు. వారిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శైలజారాణి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎస్. మస్తానప్ప, ఎన్.ఎస్.ఎస్. పీఓ/బోటనీ లెక్చరర్ విష్ణు ప్రియ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమించి కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కేర్ టేకింగ్ ఆఫీసర్, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

08. Sai jyoshna and kerrthana with mentor M. Vishnu Priya attended 4 days Hackathon on " Sustainable Bio innovation ideas phase 2 " The idea nurturing and start up readiness camp" at ANU, Guntur From 18.8.26 to 21.8.26.






09. Space research day celebration in our college

# అంతరిక్ష పరిశోధనల్లో భారత్‌కు విశ్వవ్యాప్త గుర్తింపు

## - భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు ఎం.మృత్యుంజయ
## - ఉరవకొండలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం




**కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా॥టి.శైలజారాణి**

**ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త**

అంతరిక్ష పరిశోధనలలో భారతదేశం విశ్వవ్యాప్తంగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుందని ప్రభుత్వ భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు ఎం.మృత్యుంజయ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కంప్యూటర్ అప్లికేషన్స్, జేకేసీ విభాగాల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥టి.శైలజారాణి అధ్యక్షతన జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎం.మృత్యుంజయ మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో సాధించిన అభివృద్ధి, విజయాలను విద్యార్థులకు కూలంకుశంగా వివరించారు. ప్రిన్సిపాల్ డా॥.టి.శైలజారాణి మాట్లాడుతూ 2023 ఆగస్టు 23న భారతదేశం చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌ను ల్యాండ్ చేయడం ద్వారా చారిత్రాత్మక ఘనత సాధించిందన్నారు. ఇందుకు గాను ఆ రోజును జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకొంటున్నామన్నారు. కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపకులు ఎం.సుధాకర్ మాటాల్డఉతూ భారత ప్రభుత్వం ఆదివారం నిర్వహించనున్న జాతీయ అంతరిరక్ష దినోత్సవ లైవ్ సెషన్‌ను విద్యార్థులందరూ వీక్షించి ఎన్నో విషయాలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యరకమంలో అధ్యాపకులు డా॥బి.వెంకటరాముడు, సోము, నారాయణస్వామి, కిరణ్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

10. Women equality day celebrations by women empowerment department

విశాలాంధ్ర

# మహిళా సమానత్వంపై అవగాహన పెంపొందించాలి

**విశాలాంధ్ర–ఉరవకొండ:** ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉమెన్




ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఉమెన్స్ ఈక్వాలిటీ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హిందీ అధ్యాపకులు సోమశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళల సమానత్వం, సాధికారత, విద్య, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే ఆధునిక సమాజ అభివృద్ధికి కీలకమన్నారు. మహిళల హక్కుల కోసం జరిగిన పోరాటాలను గుర్తుచేసుకోవడమే ఉమెన్స్ ఈక్వాలిటీ డే ముఖ్య ఉద్దేశమన్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ జమీలా బీబీ మాట్లాడుతూ కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కెమిస్ట్రీ అధ్యాపకురాలు సుజాత మాట్లాడుతూ ఆడపిల్లలు, మగపిల్లలను సమానంగా చూడటం కుటుంబం నుంచే ప్రారంభం కావాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థినులు మహిళా సమానత్వం, విద్య, స్వావలంబన, సాధికారతపై ప్రసంగించారు. లెక్చరర్ గాయత్రి, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మహిళల హక్కులు, సమానత్వం, సాధికారతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా విజయవంతంగా నిర్వహించారు.

ఆంధ్రప్రభ
Scan to Read Full P

# ఘనంగా ఉమెన్స్ ఈక్వాలిటీ డే వేడుకలు

**ఉరవకొండ రూరల్, ఆగస్టు 27 (ఆంధ్రప్రభ):** ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఉమెన్స్ ఈక్వాలిటీ డే వేడుకలను హిందీ అధ్యాప కులు సోమశేఖర్ అధ్యక్షత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సమానత్వం, మహిళా సాధికారత, విద్య, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని తెలిపారు. మహిళా సమానత్వం అనేది ఆధునిక సమాజ నిర్మాణంలో అత్యంత ముఖ్యమైన అంశం. ప్రపంచ జనాభాలో సగభాగం మహిళలే అయినప్పటికీ, చరిత్రలో అనేక కాలాల పాటు వారికి సమాన హక్కులు, అవకాశాలు, స్వేచ్ఛ పూర్తిస్థాయిలో లభించలేదన్నారు. విద్య, ఉపాధి, ఆస్తి హక్కులు, రాజకీయ



మాట్లాడుతున్న అధ్యాపకులు సోమశేఖర్

ప్రాతినిధ్యం, ఓటు హక్కు వంటి అనేక రంగాలలో మహిళలు వివక్షను ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితులను మార్చడానికి ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక ఉద్యమాలు నిర్వహించారు. వారి పోరాటాలు, త్యాగాలు, విజయాలను గుర్తు చేసుకోవడానికి మహిళా సమానత్వ దినోత్సవం ప్రాధాన్యతను సంతరించుకుంది అని పేర్కొన్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ జమీలా బీబీ మాట్లాడుతూ కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం. మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పు డే సమాజం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుంది అని, సృష్టికి మూలమైన స్త్రీ. ని గౌరవించడం మన బాధ్యత అని, సమాన అవకాశాలు పొందడం స్త్రీ యొక్క హక్కు అని పేర్కొన్నారు. కెమిస్ట్రీ అధ్యాపకురాలు సుజాత మాట్లాడుతూ కుటుంబంలో సమానత్వం ఉండాలని, ఆడపిల్లలను మగ పిల్లలను అన్ని విషయాలలో సమానంగా చూడాలని, అది కుటుంబం నుంచే మొదలు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ గాయత్రి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమానత్వానికి ఉద్యోగం కీలకం



మాట్లాడుతున్న ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ జమీలాబీబీ

**ఉరవకొండ, బెలుగుప్ప, న్యూస్‌టుడే :** మహిళల ఆర్థిక స్వాతంత్ర్యానికి, సాధికారతకు, సమానత్వానికి ఉద్యోగం అత్యంత కీలకమని ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ జమీలాబీబీ పేర్కొన్నారు. పట్టణంలోని డిగ్రీ కళాశాలలో హిందీ అధ్యాపకుడు సోమశేఖర్ అధ్యక్షతన ఉమెన్స్ ఈక్వాలిటీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళల సమానత్వం అనేది ఆధునిక సమాజ నిర్మాణంలో అత్యంత ముఖ్యమైందన్నారు. సమాన అవకాశాలు పొందడం స్త్రీ హక్కు అన్నారు. కుటుంబంలో అమ్మాయిని, అబ్బాయిని సమానంగా పెంచాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు పలు అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుజాత, గాయత్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

11. National Sports Day celebration in our college by Physical Department



Scan to Read Full

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



ఉరవకొండలో జాతీయ క్రీడా దినోత్సవం

**ఉరవకొండ రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రప్రభ):** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉరవకొండ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శైలజా రాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలని, మేజర్ ధ్యాన్‌చంద్ క్రీడాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపి కళాశాలకు, సమాజా నికి మంచి పేరు తీసుకురా వాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఫిజికల్ డైరెక్టర్ బోయ ప్రశాంత్ కుమార్, స్పోర్ట్స్ ఇన్‌ఛార్జ్ నారాయణ స్వామి మాట్లాడుతూ క్రీడలు శరీర దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించ డానికి ఎంతో తోడ్పడతాయ ని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విష్ణుప్రియ, అధ్యాపకులు డాక్టర్ అయ్యన్న, కిరణ్ కుమార్, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ క్రీడా పోటీల విజేతలను అభినందించారు.

# మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరం

## - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవం

**ఉరవకొండ, ఆగస్టు 29 ప్రభాతవార్త**

మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డా॥టి.శైలజారాణి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా జరిగింది. తొలుత హాకీ క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి ప్రిన్సిపాల్ డా॥టి.శైలజారాణి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి, క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు నిత్య జీవితంలో క్రీడలు భాగం చేసుకోవాలని, ధ్యాన్‌చంద్ లాంటి క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని ఆసక్తిగల క్రీడల్లో రాణించడానికి ప్రయత్నించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా॥పి.సోమశేఖర్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందన్నారు. ఫిజికల్ డైరెక్టర్ బి.ప్రశాంత్‌కుమార్, స్పోర్ట్స్ ఇంచార్జ్ ఎస్.నారాయణస్వామి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ విష్ణుప్రియ, అధ్యాపకులు డా॥జి.అయ్యన్న, ఎ.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 12. Mother language day celebrations at our college




www.suryaa.com

30 Aug 2026 - Page 3

# మాతృభాష పరిరక్షణ మనందరి బాధ్యత

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మాతృభాష తెలుగును పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి శైలజ రాణి తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా టి శైలజ రాణి అధ్యక్షతన మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన భావాలను, ఆలోచనలను, అనుభూతులను వ్యక్తపరచడానికి మాతృభాష ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. మాతృభాష తెలుగుకు గొప్ప చరిత్ర, సమృద్ధమైన సాహిత్య సంపద, అద్భుతమైన శబ్ద సౌందర్యం ఉన్నాయని గుర్తు చేశారు. నన్నయ, తిక్కన, ఎర్ర ప్రగడ వంటి కవులు తెలుగు భాషకు విశిష్టమైన సేవలు అందించారన్నారు. మన మాతృభాషను మరిచిపోకుండా ఇతర భాషలను నేర్చుకోవడం అవసరమేనని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ పి సోమశేఖర్ మాట్లాడుతూ మాతృభాష మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రతిబింబమని చెప్పారు. మాతృభాషను గౌరవించడం అంటే మన మూలాలను, సంస్కృతిని గౌరవించడమేనని సూచించారు. అధ్యాపకురాలు బి జమీల బీ బీ మాట్లాడుతూ మాతృభాష మన ఆలోచన విధానానికి, భావవ్యక్తీకరణకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఇతర భాషలను నేర్చుకోవడం అవసరమే అయినప్పటికీ మాతృభాషను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. తెలుగు సాహిత్యం, సామెతలు, జానపద గేయాలు, కథలు వంటి భాషా సంపదలు భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఇంగ్లీష్ అధ్యాపకులు నారాయణస్వామి మాట్లాడుతూ మాతృభాషలో బలమైన పునాది ఏర్పడితే ఇతర భాషలను సులభంగా నేర్చుకోవచ్చని చెప్పారు. అన్ని భాషలను గౌరవిస్తూ భాషా వైవిధ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రాచీన కవుల యొక్క పద్యాలను రాగయుక్తంగా పాడి వినిపించి పిల్లలను మంత్రముగ్ధులను చేశారు. బోటనీ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణు ప్రియ మాట్లాడుతూ ఒక మొక్కకు వేర్లు ఎంత ముఖ్యమో, మనిషికి మాతృభాష అంతే ముఖ్యమని అన్నారు. మాతృభాష మన సంస్కృతి, వారసత్వం, విలువలను తరాలకు అందించే వారధి అని పేర్కొన్నారు. విద్యార్థులు తెలుగు పుస్తకాలు చదివే అలవాటులు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వక్తలు మాతృభాష ప్రాధాన్యత, తెలుగు భాష గొప్పతనం, భాషా పరిరక్షణలో విద్యార్థుల పాత్ర గురించి వివరించారు. తెలుగు భాషా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ టి శైలజా రాణిని అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

Scan to Read Full Pap

# మాతృభాషను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ఉరవకొండ రూరల్, ఆగస్టు 29 (ఆంధ్ర ప్రభ)**: మాతృభాషను పరిరక్షించు కోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి శైలజా రాణి తెలిపారు. మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించు కొని శనివారం ఉరవకొండ లోని ప్రభుత్వ డిగ్రీకళాశాల లో మాతృ భాష దినోత్సవా న్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాతృభాష మన జీవితానికి తొలి మెట్టు అని మన తల్లి నుంచి, మన కుటుంబం నుంచి, మన సమాజం నుంచి మనం మొదటగా నేర్చుకునే భాషే మాతృభాష, మన భావా లను, ఆలోచనలను, అనుభూ తులను సహజంగా వ్యక్తపరచడానికి మాతృభాష ఎంతో దోహదపడుతుంది తెలిపారు. తెలుగు భాషకు గొప్ప చరిత్ర, సమృద్ధమైన సాహిత్య సంపద, అద్భుత మైన శబ్ద సౌందర్యం ఉన్నాయి. నన్నయ, తిక్కన, ఎర్రప్రగడ వంటి కవులు తెలుగు భాషకు విశిష్టమైన సేవలు అందించారన్నారు .ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థులు ఇంగ్లీష్‌తో పాటు ఇతర భాషలను నేర్చుకోవడం ఎంతో అవసరం. అయితే ఇతర భాషలను నేర్చుకునే క్రమంలో మన మాతృభాష ను మరచిపోకూడదని, ఇతర భాషలను గౌరవిస్తూ, మన మాతృభాషను ప్రేమించి, పరిరక్షించు కోవాలన్నారు. మాతృభాష కేవలం సంభాషణ సాధనం మాత్రమే కాదు. అది మన సంస్కృతి, సంప్రదా యాలు, ఆచారాలు, విలువలు, మన వ్యక్తిత్వానికి ప్రతీక. మాతృభాషను భావితరాల కు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత ఉటంకించారు.విద్యార్థులు తెలుగు పుస్తకా లను చదవడం, తెలుగు సాహిత్యాన్ని తెలుసుకోవడం, తెలుగు భాషలో మాట్లా డటం, రాయడం వంటి అలవాట్లను పెంపొందించు కోవాలి. సాంకేతికతను కూడా మాతృభాష అభివృద్ధికి ఉపయోగించుకోవాలి. వైస్ ప్రిన్సిపాల్ సోమశేఖర్ మాట్లాడుతూ మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవ హారాలకు ప్రతిబింబమని అన్నారు. మాతృ భాషను గౌరవించడం అంటే మన మూలాలను, సంస్కృతిని గౌరవించడ మేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మన ప్రాచీన కవుల యొక్క పద్యాలను రాగ యుక్తంగా పాడి వినిపించి పిల్లలను మంత్ర ముగ్ధులను చేశారు.బోటనీ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ ఆఫీసర్ విష్ణుప్రియ మాట్లాడుతూ ఒక మొక్కకు వేర్లు ఎంత ముఖ్యమో, మనిషికి మాతృభాష అంతే ముఖ్యమని అన్నారు. మాతృభాష మన సంస్కృతి, వారసత్వం, విలువలను తరతరాలకు అందించే వారధి అని పేర్కొన్నారు. విద్యార్థులు తెలుగు పుస్తకాలను చదివే అలవాటును పెంపొంది ంచుకోవాలని సూచించారు. మాతృభాష ప్రాధాన్యత, తెలుగు భాష గొప్పతనం, భాషా పరిరక్షణ లో విద్యార్థుల పాత్ర గురించి వివరించారు.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శైలజారాణి

విశాలాంధ్ర

# మాతృభాషను పరిరక్షించుకోవాలి




**విశాలాంధ్ర –ఉరవకొండ:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీ. శైలజారాణి అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాలు, విలువలు, వ్యక్తిత్వానికి ప్రతీక అని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. తెలుగు భాషకు గొప్ప చరిత్ర, సమృద్ధమైన సాహిత్య సంపద ఉన్నాయని, నన్నయ, తిక్కన, ఎర్రప్రగడ సేవలను గుర్తుచేశారు. ఇతర భాషలను నేర్చుకోవడంతో పాటు మాతృభాషను ప్రేమించి పరిరక్షించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తెలుగు పుస్తకాలు చదవడం, తెలుగులో మాట్లాడటం, రాయడం వంటి అలవాట్లను పెంపొందించుకోవాలని అన్నారు. అధ్యాపకులు సోమశేఖర్, బి. జమీల బీబీ మాతృభాష ప్రాధాన్యతను వివరించారు. ఇంగ్లీష్ అధ్యాపకులు నారాయణస్వామి ప్రాచీన కవుల పద్యాలను రాగయుక్తంగా ఆలపించి విద్యార్థులను అలరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విష్ణుప్రియ మాతృభాషను మొక్కకు వేర్లతో పోల్చారు. మాతృభాషను కాపాడుకోవడం ద్వారా మన సంస్కృతిని భావితరాలకు అందించాలని వక్తలు పిలుపునిచ్చారు.